క వి త్వం

# తాజా అన్యాయం

ఇంద్రపాల శ్రీనివాస్



# తాజా అన్యాయం

ఇంద్రపాల (ఎరసాని) శ్రీనివాస్

సరిత ప్రచురణలు
హైదరాబాద్
2014

**TAAJAA ANYAAYAM**

Poetry by Indrapala Srinivas

| | | |
|---|---|---|
| First Edition | : | September 2014 |
| Price | : | ₹ **60/-** |
| Copies | : | 500 |
| Published by | : | Saritha Publications |
| Cover Design | : | Ramana GV |
| For Copies | : | **Indrapala Srinivas**<br>H.No. 7-1-38 / 1 / 89<br>B.J.R. Nagar, D.K. Road, Ameerpet,<br>Hyderabad - 500 016.<br>Ph : 90522 41005 |
| For Books | : | Vishalandhra Book House<br>Hyderabad & All branches<br><br>Prajashakti Book House<br>Chikkadapally & All branches<br><br>Navodaya Book House<br>Kachiguda, Hyderabad |
| DTP & Printing | : | **Sri Uday Printers**<br>3-5-170 / 1 /8 / 1 / A<br>Narayanguda, Hyderabad - 29.<br>**Ph : 040-64511385** |

నా తల్లిదండ్రులు

**శ్రీమతి & శ్రీ ఎరసాని శంకరయ్య, యశోద గారలకు**

హృదయపూర్వకంగా ...

# కృతజ్ఞతలు

❈ శ్రీ మహబూబ్, ఆంగ్ల అధ్యాపకులు, S.L.N.S జూనియర్ కళాశాల, యాదగిరి గుట్ట గారికి

❈ శ్రీ పోల జైపాల్ రెడ్డి, ఎడపల్లి, నిజామాబాద్ గారికి

❈ శ్రీ ఎమ్. భూపతి, పత్తికొండ, కర్నూలు గారికి

❈ శ్రీ బి. జహంగీర్‌జీ, కొత్తూర్, మహబూబ్‌నగర్ గారికి

❈ శ్రీ రమణ జీవి గారికి

❈ శ్రీ ఉదయ్ ప్రింటర్స్, నారాయణగూడ, హైదరాబాద్ గారికి.

❊ ❊ ❊

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | కవిత్వం కనిపించని కళ్ళు | 9 |
| 2. | ఏ … ? | 10 |
| 3. | ముమ్మాటికీ | 11 |
| 4. | నింగికి నేలకు నడుమ | 12 |
| 5. | చావు లేని నీడ | 13 |
| 6. | వంచనల పంచన | 15 |
| 7. | ఎన్నో … | 16 |
| 8. | సోమరితనానికి చివరిరోజు | 17 |
| 9. | ఓటు పోటు | 18 |
| 10. | మనసులోతు | 20 |
| 11. | ఆమూలాగ్రం ముస్తాబు | 22 |
| 12. | చస్తే మళ్ళీరాను | 24 |
| 13. | భారతదేశ ఓటరు అలియాస్ సగటు భారతీయుడు | 25 |
| 14. | మనుషుల ప్రపంచం | 27 |
| 15. | తప్పదు ! | 29 |
| 16. | సహజమైన అసహజం | 30 |
| 17. | రాజ్యాంగానికి దత్తత పుత్రులు | 32 |
| 18. | చివరి మెతుకు | 34 |
| 19. | కిటికీలు లేని కంప్యూటర్ గది | 35 |
| 20. | నిరాడంబరానికి సమీపంగా | 37 |
| 21. | హైరానా | 38 |
| 22. | సంవత్సరానికి రెండుసార్లు సద్వినియోగమౌతున్న జీవితం | 39 |

| | | |
|---|---|---|
| 23. | హైటెక్ మానవుడు | 41 |
| 24. | ఆకలి పాత్ర | 43 |
| 25. | ఊరడింపు | 47 |
| 26. | ప్రజాస్వామ్య బాధితులు | 48 |
| 27. | సాదాసీదా | 49 |
| 28. | కన్నీళ్ళ కలయిక | 50 |
| 29. | సర్వ సాధారణం | 51 |
| 30. | ఈ శతాబ్దపు అతి పెద్ద గజదొంగ | 52 |
| 31. | శవాలు | 53 |
| 32. | బలిసిన చేతులు | 56 |
| 33. | ఆకలి ఇల్లు | 57 |
| 34. | మనిషి చెట్టైతే ... | 59 |
| 35. | ఆత్మ శాంతించి చావదు ! | 60 |
| 36. | దారిలేని మహా సముద్రం | 61 |
| 37. | నిజాయితికి నిప్పు | 62 |
| 38. | ప్రేమఒడి | 63 |
| 39. | రోడ్డు నడుము మీద | 64 |
| 40. | ఖాళీ కాని కవిత్వం | 66 |
| 41. | నైలు నదంత ప్రేమ | 68 |
| 42. | నరకయాతన | 69 |
| 43. | క్రీస్తుపూర్వం | 70 |
| 44. | ఎగ్ ఒడిలో | 71 |
| 45. | నరకం బస్టాండ్ | 72 |
| 46. | బలహీనపు కాళ్ళు | 73 |

| | | |
|---|---|---|
| 47. | ఆగిపోయేవరకు ఆగదు | 74 |
| 48. | పాత ఆకలి | 75 |
| 49. | రద్దు | 76 |
| 50. | ఛీడ పురుగుల మీద యుద్ధం | 77 |
| 51. | రహదారి | 78 |
| 52. | బతుకు కోసం | 79 |
| 53. | చీకటి దీపం | 80 |
| 54. | అమ్మ కొంగు | 81 |
| 55. | వెతుక్కుంటూ ... | 82 |
| 56. | ఆమె నేను | 83 |
| 57. | కొత్త రోజు | 84 |
| 58. | ఖజానాశాఖ | 85 |
| 59. | ఇక్కడ కరువు లేదు | 86 |
| 60. | పెను ప్రమాదం | 87 |
| 61. | శృంగార జలగ | 88 |
| 62. | తెలుసని తెలియదు | 89 |
| 63. | ఆఖరు నిమిషం | 90 |
| 64. | చక్కెర పొంగలి | 91 |
| 65. | దారి కావాలి ! | 92 |
| 66. | పడుచుపిల్ల | 94 |
| 67. | దారుణం | 96 |
| 68. | పరమ పవిత్రం | 97 |
| 69. | నిలువు దోపిడి | 99 |
| 70. | అడుగుజాడలు | 102 |

71. వరి చేనుకు శ్రీమంతం 104
72. హృదయపూర్వకంగా 105
73. ప్రముఖ నర్తకి నాగుపాము 106
74. కొత్త పథకం 107
75. హ్యాండిల్ 108
76. దుర్మార్గపు గాలి 109
77. తాజా అన్యాయం 110
78. ప్రకృతి భాష 111
79. సమీకరణాలు 112
80. చిరకాల ప్రపంచ సమస్య 114
81. సూక్ష్మీకరణం 115
82. మరో గత్యంతరం ఉందా ... !? 116
83. యాత్రలు 117
84. రాత్రి రంగు 118
85. క్లీన్ బౌల్డ్ 119
86. ఒక మనిషి ... ఒక నాలుక ... వంద మాటలు ... 120
87. తుపాకి గొట్టాల నీడలో 121
88. అంతుచిక్కని ఆకలి 123
89. నిచ్చెనమీద 124

# కవిత్వం కనిపించని కళ్ళు

కన్నీటిలో తొణికిసలాడే కవిత్వాన్ని
పసిగట్టలేని పాడుకళ్ళు
చిరునవ్వులో విరబూస్తున్న కవిత్వాన్ని
వీక్షించలేని గుడ్డికళ్ళు
కౌగిలింతలో కవ్విస్తున్న కవిత్వాన్ని
ఒడిసిపట్టుకోలేని కామపు కళ్ళు
ముద్దులో మురిపిస్తున్న కవిత్వాన్ని
గ్రహించలేని స్వార్థపుకళ్ళు
తల్లి ఒడిలో చెలియమదిలో
చెమట బిందువులో ప్రకృతి గుండెల్లో
మనసుపెట్టి చూస్తే గానీ కనిపించదు కవిత్వం
కళ్ళుండీ చూడలేకపోతే తరించదు మీ జీవితం
నర నరాన్నీ నాట్యమాడిస్తున్న శ్రమశక్తిని
పేగు పేగులో వినిపిస్తున్న ఆకలి చప్పుడుని
గడప గడపను ముద్దాడుతున్న చావుడప్పుని
మనిషి మనిషినీ పీక్కుతింటున్న పేదరికపు జబ్బుని
చూసి హృదయం ద్రవించి
నయనం ఉప్పొంగి
కాసిన్ని కన్నీళ్ళను కాకుండా
కవిత్వాన్ని కార్చుతున్నాను

❊ ❊ ❊

# ఏ ... ?

ఈ ప్రపంచంలో మనుషులు రెండు రకాలు
జీవితాన్ని కడుపుకు అంకితమిచ్చినవాళ్ళు
ఆకలికి కడుపును అంకితమిచ్చినవాళ్ళు
తరతరాలుగా తాత ముత్తాత మనవళ్ళ దగ్గర
సంపద మూలుగుతూ ముక్కి ముక్కలౌతుంటే
మిగతా జనమంతా ముష్టివాళ్ళుగా
రూపాంతరం చెంది
నష్టజాతకుల జాబితాలో చేరిపోయి
విశ్రమించని విలాపాగ్నిలో అశ్రుజలపాతాలను ఆశ్రయించి
బతుకునిండా అసంతృప్తితో
మనసు నిండా ఆవేదనతో
తల్లి కడుపులోనే
దరిద్రపు విషనాగు కాటేసిన
ఆఖరు చూపులతో
పొద్దస్తమానం పొట్టకూటికొరకే పోరాడుతుంటే
ఏ రోజు వాళ్ళ కడుపు నిండుతుంది ?
ఏ ప్రభుత్వం ఈ దేశానికి పట్టిన
పేదరికపు బూజు దులుపుతుంది ??

❊ ❊ ❊

# ముమ్మాటికీ

ఇక ఎవరి కొంపలు ముమ్మాటికీ
మునిగిపోవు
ఒక్క వర్షపు చుక్కైనా
నేలరాలితే కదా !

వంద ఎకరాలున్నా
అర ఎకరా ఉన్నా
అందరికి దిక్కు మొక్కు వానదేవుడే

ఆకాశం బద్ధకానికి
నిలువెత్తు సంతకమై పోయినప్పుడు
మేఘాలు ఉరమడం మెరవడం మానేసి
సంవత్సరాల కొలది
మొహం చాటేస్తున్నప్పుడు
రైతు కళ్ళల్లో
ఓ కంట కన్నీరు
మరో కంట నెత్తురు
కుడి ఎడమ కాలువలై పారడం ఖాయం

"అసలు వర్షాలు ఎందుకు పడటం లేదని ... ?"
ఈ ప్రపంచంలోనే అతి పెద్ద అనుమానం
నీకు అకస్మాత్తుగా కలిగినప్పుడు
తక్షణమే ప్రతిపక్ష పార్టీ అధ్యక్షుణ్ణి
వాయువేగంతో సంప్రదించు
అధికార పార్టీపై
అక్కసు వెళ్ళగక్కడానికి
అతడు ఆర్నెల్ల నుండి
అదేపనిగా కాపు కాచుకొని కూర్చొన్నాడు

❊ ❊ ❊

# నింగికి నేలకు నడుమ

నింగికి నేలకు నడుమ
మనిషి బతుకు
ఆకలిపోటుకు ఛిన్నాభిన్నం

ఆశా నిరాశల మధ్య
మనిషి జీవితం
అర్ధాంతరంగా అస్తమయం

బిందె నిండా
కన్నీటి బిందువులు
పళ్ళెం నిండా
కరువు ప్రళయతాండవం

ఆకాశం అంత పెద్దదైనా
మా అమ్మకున్నంత మనసు లేదు దానికి
ఒక్క చుక్క నీళ్ళివ్వట్లేదు

భూగోళం ఎంత విశాలమైనదైతే ఏంటీ ... ?
మా నాన్నకున్నంత ముందుచూపు లేదు
ఒక్క ముద్దనైనా నోటికి అందించడం లేదు

ఒక్క వాన చినుకు కొరకు
శతకోటి కళ్ళు నిరీక్షిస్తున్నాయి
ఒక్క పంట కొరకు
యావత్ భారతదేశం పడిగాపులు గాస్తుంది

వగలమారి వయ్యారి మేఘమా !
ఒక్కసారి నిద్ర మేల్కో
నిదానంగానైనా సరే
కరిగి నేలకొరిగి పో !

చిలిపి చూపుల తళుకుల ఆకాశమా !
ఒక్కసారి ఆవలించు
అన్నదాతల కొడిగట్టిన కొనశ్వాసను నిలబెట్టేందుకు
కళ్ళు చెదిరేలా ఒళ్ళు జలదరించు

❊ ❊ ❊

# చావులేని నీడ

ఎండకు బేజారెత్తి
నీడ బయటికి రానంటుంది
ఏ కలుగులో దాక్కుందో నీడ
జాడ లేకుండా జారుకుంది
చెట్టుతో చెలిమి చేసే నీడ
మట్టితో మనసు విప్పే నీడ
ఎవరు పొట్టన పెట్టుకున్నారో ఏమో !
బొత్తిగా కనిపించడం మానేసింది
నలుగురి సేద తీర్చి కుదుటపరిచే నీడ
పేద ధనిక ఏ తారతమ్యతలు లేకుండా
అందరిని అక్కున చేర్చుకొని సమానంగా చూసే నీడ
కులం మతం కుతంత్రాలు లేని నిష్కల్మషమైన నీడ
నా వాళ్ళు పరాయివాళ్ళు అని పక్షపాతం చూయించని నీడ
ఏనాటికి పక్షవాతం రాని నీడ
మనిషినైనా పశువునైనా తన ఒడిలోకి చేర్చుకొని
ఓదార్చే కన్నతల్లి లాంటి నీడ
నీతో నిత్యం క్రీడించే నీడ
ఏ స్వార్థం లేని నిజాయితి నీడ
నీలో హుషారు నింపే నీడ
నిరంతరం నీ క్షేమం తలిచే నీడ
లాలించే నీడ
ప్రేమించే నీడ
స్వాగతించే నీడ
ఏనాడు వెళ్ళిపొమ్మని కసురుకోని
అమ్మమ్మ లాంటి నీడ
బాటసారిని "బాగున్నావా ... ?" అంటూ
ఆత్మీయంగా పలుకరించి గుండెలకు హత్తుకునే నీడ
ప్రేమికులను మనఃస్ఫూర్తిగా ఆహ్వానించి
అనురాగంతో అల్లుకునే నీడ

రైతు చెమట చుక్కలను
తన చల్లని కొంగుతో తుడిచే నీడ
శ్రామికుడి నుదిటిన
ప్రేమతో ప్రియురాలి వలె ముద్దు పెట్టే నీడ
వాడ వాడల
చెట్టు కిందా
చూరు కిందా
గోడ కిందా
గొడుగు కిందా
చేతికి అందకుండా
కడుపు నింపే నీడ
ఊతకర్రలా
మనిషిని నడిపించేది నీడ
ఊరపిచ్చుకకైనా
కావల్సింది పిడికెడంత నీడ
నియంతకైనా
నీతిమంతుడికైనా
విషనాగుల కైనా
క్రూర మృగాలకైనా
తలదాచుకునేందుకు ఇంత నీడ కోసమే
తరతరాల తపన
అక్షాంశ రేఖాంశాల వద్దే కాదు
అవనీతలమంతటా విస్తరించిన నీడ
ఏనాడు నిన్ను విస్మరించక
విశ్వమంతటా వికసిస్తున్న నీడ
చల్లదనాన్ని ముద్రించే నీడ
నిద్రకు జన్మనిచ్చే కనుపాపల్లాంటి నీడ
మనిషిని వీడిపోని నీడ
ఏనాటికి వాడిపోని నీడ
స్మశానంలో సమాధి కింద
చావులేని శాశ్వతమైన నీడ

❀ ❀ ❀

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Taja+Anyayam**

* * *